బహుమానార్హత

శ్రీరాగి



ఉదయము షుమారు పదిన్నరగంటలవుతోంది వాతావరణం ప్రశాంతంగా ఉంది ఆ వూరి హైస్కూలులో టీచర్లందరూ తమతమ తరగతులలో కుర్చీలలో ఆసీనులై పాఠాలు చెప్పటం మొదలుపెట్టారు అక్కడక్కడ కొన్ని తరగతులలో ఇంకా ప్రార్థనపద్యాలు వినపడుతున్నాయి హెడ్‌మాస్టరు విద్యార్థులు ఇంకా ఎవరైనా క్లాసులోకి పోకుండా వరండాలలో పచార్లుకొడుతున్నారేమోనని, వరండాలలో ఆమూలనుంచి ఈమూలకి విరుసుగా తిరుగుతున్నాడు చేతిలో పేమ్‌బెత్తం పట్టుకొని

శాంత అప్పుడే హైస్కూలు ఆవరణలోకి కాలుపెట్టింది. ఆమెకు ఒక చేతిలో, క్లాసు పుస్తకాలు ఆనాటికి కావలసినవి, ఉన్నాయి ఆకుపచ్చపరికిణీ, మబ్బురంగు వోణీ, తెల్ల జాకెటు ఆమె దుస్తులు కాళ్లకు చెప్పులు లేవు వయస్సు పదునాలుగేండ్లులోపు ఉంటుంది చూడటానికి, అందంగా, ముచ్చటగా ఉంటుంది ముఖంలో అమాయకత్వం గోచరిస్తుంటుంది అలా అని ఆమె ముఖంలో మనకు తెలివితేమి ఎక్కడా కనిపించదు

శాంత బెదురు బెదురుగా అడుగులు వేసుకుంటూ హైస్కూలు బిల్డింగు మెట్లు ఎక్కి, తన క్లాసురూము వేపుకు నడిచింది ఆనాడు తనయింట్లో ఎంత త్వరగా పని తెమిలించుకొని బయట పడదామన్నా, ఆలస్యం అవనేఅయింది తన క్లాసురూముకు వచ్చేటప్పటికి, క్లాసు టీచరు అప్పటికే ఆరోజు పాఠం బోధిస్తున్నాడు

శాంత క్లాసుగుమ్మంవద్దకు వచ్చి, టీచరుకు నమస్కారం చేసింది

క్లాసులో శాంతను చూసేసరికి గుసగుసలు బయలుదేరినయి. కొంతమంది ఎగతాళిగాను, కొంతమంది అసహ్యంగాను, కొంతమంది విచారంగాను, శాంతవేపు తమ దృక్కులు ప్రసరింపచేశారు శాంత ఈ చూపులు గమనించింది అసలే లోపల ఆలస్యం అయినందుకు బెదురుగావుందేమో, ఈ చూపులకు ఆమె మరీ క్రుంగిపోయింది

టీచరు శాంతనమస్కారం అందుకొని ఆమెను లోపలికి వచ్చి కూర్చోమన్నాడు శాంత తన స్థానంలోకి వచ్చి కూర్చుంది టీచరు పిరియడ్ ఆఖరువరకు పాఠం సాగించి, వెళ్లబోయేముందు శాంతను దగ్గరకు పిలిచి ఇలా చెప్పాడు

“అమ్మాయీ, ఇందాక హెడ్‌మాస్టరుగారు నోటీసు పంపించారు, ఈనెల జీతం కట్టనివాళ్ల పేర్లను కొట్టేశామని, వాళ్లని క్లాసుకు హాజరు కానీయవద్దని దానిలో నీ పేరుకూడా ఉంది పాపం మీ మామయ్య ప్రతినెలా ఠైముకే జీతం కట్టేవాడే ఈసారి ఎందుకిలా చేశాడో?”

నోటీసువిషయం విని, శాంతముఖం తెల్లబడింది ఆ ముఖంలో కళా, కాంతులు లేవు

“అయితే మాస్టారూ, నేనిప్పుడే ఇంటికి వెళిపోతాను,” అని పెగిలీ పెగలని గొంతుతో అంది

“నువ్విప్పుడే ఇంటికి వెళ్లక్కరలేదమ్మాయీ, ఈపూట ఉండి ఒంటిగంటకి యింటికి వెళ్లిపో,” అని అన్నాడు క్లాసు టీచరు

క్లాసుటీచరు మధ్యతరగతికుటుంబానికి చెందినవాడు తన బాల్యంలో బాగా బీదరికం అనుభవించిఉండటంవల్ల బీదల కష్టసుఖాలు అతనికి బాగా తెలుసు శాంత క్లాసులోని పిల్లలలో చాలామందికన్న తెలివైనది తన పాఠాలు శ్రద్ధగా చదివేది అందుకే క్లాసుటీచరు అభిమానం సంపాయించింది హెడ్‌మాస్టరు విద్యార్థినిని స్కూలులో హాజరుకావద్దని నోటీసిచ్చిన తర్వాత ఆపూటమాత్రమే క్లాసులోఉండి పొమ్మనటంకన్న, ఇంకేం చెయ్యగలడు?

అతిభారంగా శాంత మిగతాపిరియడ్సులో ముళ్లమీద కూర్చొన్నట్లు కూర్చొని పాఠాలు వింది

ఒంటిగంటకు శాంత విచారహృదయంతో యింటికి వచ్చి పుస్తకాలు ఒకమూల పడేసి చాపమీద ముఖం బోర్లకిలా పెట్టుకొని, పడుకొంది శాంత తల్లిదండ్రులు చిన్నప్పుడే గతించారు అప్పటినుంచీ మేనమామ దగ్గిరికి తీసి పెంచుతున్నాడు ఆయన తన మేనకోడలిని గారాబంతోనే చూస్తాడు కాని శాంత అత్తకు శాంతఅంటే సరిపడదు, శాంత పొడగిట్టదు యింటి చాకిరీఅంతా శాంతచేతే చేయిస్తుంది మేనమామఆదరంతో ఇన్నాళ్లూ శాంత ఎలాగో కాలం గడుపుతూవచ్చింది శాంత అత్త సీతమ్మ మేనమామ రాజారావు

రాజారావుకు పిత్రార్జితం ఏమీ లేదు అతనొక షాహుకారుదగ్గరు గుమాస్తాచేస్తూ, నెలకు 40 రూపాయలు తెచ్చుకొంటాడు ఆ నలభైరూపాయలతోనే తన సంసారం అంతా గడవాలి ఈ రోజుల్లో ఒక సంసారం గడవాలంటే నెలకు అధమపక్షం వందరూపాయలు అవసరమయితే, రాజారావు నలభైరూపాయలతో తన జీవితయాత్ర ఎట్లా గడపగలడు? శాంతకు జీతం ఎక్కడనుంచి తెచ్చికట్టగలడు?

శాంత యిప్పుడు స్కూలు ఫైనలు చదువుతున్నది మరి రాజారావు శాంతను ఇంతవరకు ఎట్లా చదివించాడనికదూ, మీ సందేహం? శాంతను ఫస్టుఫారంలో హైస్కూలులో చేర్చాడు ఫస్టుఫారం యాన్యుయల్ ఎగ్జామినేషన్సులో శాంతకు అన్ని సబ్జక్టుల్లోను ఫస్టుమార్కులు వచ్చినయి రాజారావు అభ్యర్థనమీద ఆమె పేరును గవర్నమెంటు స్కాలరుషిప్పు కోసం రెకమెండు చేశాడు హెడ్‌మాస్టరు శాంత అదృష్టం బాగుంటంవల్లనో, డిస్ట్రిక్టు ఎడ్యుకేషనల్ ఆఫీసరుగారి దయవల్లనో, గవర్నమెంటువారు, శాంతకు స్కాలరుషిప్పు యిచ్చారు, నెలకు పదిరూపాయల చొప్పున ఆ స్కాలరుషిప్పుతోనే శాంత చదువు స్కూలుఫైనలుదాకా సాగింది

ఫిఫ్తుఫారంలో ఆఖరి పరీక్షలకి శాంత జబ్బునపడ్డది పరీక్షలకు హాజరుకాలేకపో

యింది అర్ధసంవత్సర పరీక్షలలో ఆమెకు మంచిమార్కులు రావటంచేత, స్కూలువారామెను ఆ యేడుకూడా ప్యాసు చేశారు కాని ఆ దెబ్బతో ఆమె తన స్కాలరుషిప్పను పోగొట్టుకొంది స్కూలుఫైనలు మొదటినుంచీ రాజారావే ఆమెకు ఎలాగో తంటాలుపడి జీతం కట్టున్నాడు అక్టోబరు నెలదాకా ఎలాగో నెట్టుకురాగల్గాడు కాని పాపం అక్టోబరు నెలకు జీతం కట్టలేకపోయినాడు అందుకే శాంతపేరు స్కూలు రిజిష్టరులోనుంచి కొట్టివేశారు

రాజారావు ఎందుకో పనిఉండి ఒంటిగంటకు యింటికి వచ్చాడు చాపమీద పడుకొన్న శాంత అతనికి కన్పడింది కారణం వెంటనే గ్రహించాడు శాంత దగ్గరకు పోయి "శాంతా, ఈ మాత్రానికే యింత యిదవుతావు దేనికి? వారంరోజుల్లో ఎక్కడో అక్కడ డబ్బుతెచ్చి జీతం కడతాను గాని, నీ చదువు ఆపుతానా? పిచ్చిపిల్లా! లే! అన్నం తిని, పాఠాలు చదువుకో" అని బుజ్జగించాడు

శాంతమాత్రం ఎంతసేపని కుమిలి కుమిలి దుఃఖించగలదు? తన మేనమామ ఓదార్పు మాటలకు శాంత శాంతపడి, ఎలాగో అన్నం ఎంగిలిపడి, యింటిపనులు చూసుకోటం మొదలుపెట్టింది లేకపోతే అత్త తనని కమిలి మింగెయ్యదూ?

ఎలాగో స్కూలుఫైనలు ముగించి సెకండరీగ్రేడు టీచరు ట్రెయినింగు అయి, తన జీవితం గడిపివేద్దాం అనుకొంది శాంత రాజారావుకూడా అదే వుద్దేశ్యంలో ఉన్నాడు ఉద్యోగం చేసుకొంటూవుంటే, తన పెళ్లిసంగతి తనే చూసుకొంటుందిలే అని రాజారావు ధైర్యం లేకపోతే ఈ రోజుల్లో చేతిలో కానీ లేకుండా తను మార్కెట్టులో వరపసువును ఎలా కొనగలడు?

తమ హైస్కూలు వార్షికోత్సవం ఆ మరునాడు అతివైభవంగా జరుగుతుందని శాంతకి తెలుసు

ఆ వార్షికోత్సవం రోజున అనేకమయిన ప్రోగ్రాములు ఏర్పాటు చేయబడ్డయి అంతకుముందే పక్షంరోజుల క్రితంనుంచీ క్రీడారంగాలలోను, వ్యాసరచన, వక్తృత్వము మొదలగు వానిలోను విద్యార్థులలో పోటీలు జరుపబడినయి

దానిలో వ్యాసరచనలోను, వక్తృత్వ పోటీలోను శాంత తోడి విద్యార్థినులతో పాటు పాల్గొంది ఆరోజు క్రిందనే ఆపోటీ ఫలితాలు తెలుపబడ్డయి వ్యాసరచనలోను, వక్తృత్వపోటీలోను, శాంతదే ప్రథమ బహుమానం ప్రతిఫలంగా వెండిపతకము బహూకరింపబడాల్సి ఉంది

బహుమతులు వార్షికోత్సవంనాటి సాయంకాలము పంచబడును అని విద్యార్థులకు తెలిపారు టీచర్లు

వార్షికోత్సవం రోజున సాయంకాలము శాంతకు తన పేరు రిజిష్టరులోనుంచి కొట్టివెయ్యడంచేత స్కూలుకు పోయి ఉత్సవంలో పాల్గొనడానికి మనస్సు ఒప్పలేదు కాని తన సహాధ్యాయిని జానకి బలవంతము మీద చివరకు వార్షికోత్సవం చూడటానికి, తనకు ఇయ్యబోయే వెండిపతకం తీసుకొందామనే ఉబలాటంతో, తన మేనమామ, అత్త, అనుమతితో, ముస్తాబయి స్కూలుకు హాజరయింది శాంత

సభాకార్యక్రమానికి అధ్యక్షునికి కావలసిన కుర్చీ, బల్లా మొదలయినవి అమర్చారు ఒక బల్లలకూర్పుతో అమర్చిన వేదిక మీద

అధ్యక్షుని సమీపములోనే విద్యార్థినులకు ప్రత్యేకంగా సీట్లు ఏర్పాటు చేశారు ప్రేక్షకులకు, విద్యార్థులకు, దూరంగా వరుసగా బల్లలు వేశారు

జరుగవలసిన సభాకార్యక్రమము ముగిసి, వివిధ పోటీలలో పాల్గొన్న వారికి, బహుమతులు పంచియిచ్చే ఘట్టంవచ్చింది చెప్పటం మరిచాను, సభాధ్యక్షులు

(15-వ పేజీ చూడండి)

లక్ష్మయ్య కాపుతో వెళ్లిపోతుంది

'నాన్సెన్స్!' అంటూ దాన్ని తన్నేడు అంతే లక్ష్మయ్య లేచి పలకతో ఇన్స్పెక్టరు మొఖంమీద కొట్టి ఇంటికి పరిగెత్తుకుంటూ వచ్చేడు తువ్వాయి కూడా లక్ష్మయ్య వెనకాలే గెంతులేస్తూ వచ్చింది కొడుకు పరిగెత్తుకుంటూ రావటాన్ని చూసి తండ్రి గాభరాపడ్డాడు తువ్వాయిమీద జోగుకాలుమచ్చ స్పష్టంగా కనపడుతోంది

5

ఆ రాత్రి పెళ్లున జ్వరం వచ్చింది వళ్లు సలసలా కాగిపోతోంది లక్ష్మయ్య కు పలవరిస్తున్నాడు 'వెధవ అంతటేం తువ్వాయిని అనుభవిస్తాడు' అన్నాడు

'నాన్నా పంతులి బరికి నేనింక ఎళ్లను నువ్వేమీ అనవు కాదూ' అన్నాడు రామయ్య గుండె నీరైపోయింది

'అనను లేరా లక్ష్మయ్యా' అన్నాడు

మర్నాడు మామూలుగా లక్ష్మయ్య రాకపోటంతో తువ్వాయి గుంజకట్టు తెంపుకుని ఇల్లంతా దొరుతీసింది లక్ష్మయ్య మంచందగ్గరకువచ్చి తలతో లక్ష్మయ్యని తడిమింది

పడుకున్న లక్ష్మయ్య, తువ్వాయి మెడ గబుక్కున కౌగలించుకున్నాడు

పంతులు రామ్మూర్తికి కట్టుకట్టి పంపించేరు వాళ్లింటికి పంతులు రామయ్యతో జరిగిందంతా చెప్పేరు రామయ్య అంత విని

'వాడు దానికన్న ఒకరోజు మ్రమే పెద్ద ఇంటికీ తువ్వాయంటే అంత ప్రేమేమిటో!' అన్నాడు

'అసలు వాడికి చాలా తెలివితేటలున్నాయి పట్నం పంపి పెద్దచదువు చదివించండి' అన్నాడు పంతులు పైమాటలు వినిపించుకోకుండా

'సరే వెళ్లొస్తా!' అంటూ పంతులు రామయ్య మాట్లాడకపోవటం చూసి అన్నాడు

'నాన్నా పట్నం వెళ్తావా' అన్నాడు జ్వరం తగ్గినతర్వాత రామయ్య లక్ష్మయ్యను

'ఊహూ!' అన్నాడు 'మరేం చేస్తావురా?'

'తువ్వాయితో ఆడుకుంటాను' అన్నాడు వెంకన్న, 'వ్యవసాయంలోకి బాబుగార్ని పెట్టండి' అన్నాడు

'అంతే చేయాలి మరి తువ్వాయికోసం' అన్నాడు రామయ్య చుట్టనుసి రాల్చుతూ ★

బహుమానార్హత

(13-వ పేజీ తరువాయి)

ఆ వూరి సబ్ జడ్జీగారు వారు దయతో విద్యార్థి, విద్యార్థినులకు, బహుమతులు పంచి యివ్వటానికి అనుమతించారు

విద్యార్థినుల స్థానంలో మిగతా విద్యార్థినులతోపాటు, శాంత, జానక కూర్చొన్నారు

గెలుపొందిన విద్యార్థుల పట్టి తీసి హెడ్ మాష్టరు ఒక్కొక్క పేరే బిగ్గరగా చదివి, ఆయా విద్యార్థికి వచ్చిన బహుమతి తీసి సబ్ జడ్జీగారి చేతి కిస్తున్నారు సబ్ జడ్జీ ఆ బహుమతులను విద్యార్థులకు ఇస్తున్నారు గెలుపొందిన విద్యార్థులొక్కొక్కరే బహుమతులు స్వీకరించి సబ్ జడ్జీకి నమస్కారంచేసి, తమ స్థానాలకు తిరిగి వెళ్లిపోతున్నారు బహుమతులు పొందినవారి ముఖాల్లో ఆనందం చిందులు తొక్కుతున్నది శాంత తనపేరు ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్నది

చివరకు శాంత పేరు రానేవచ్చింది హెడ్ మాష్టరు వ్యాసరచనలోను, వక్తృత్వపోటి పరీక్షలలోను ప్రథమ బహుమతి స్కూలు ఫైనలు విద్యార్థిని 'శాంత'కు వచ్చిందని బిగ్గరగా ప్రకటించాడు హెడ్ మాష్టరు తన్ను పిలవబోతున్నాడని శాంత లేవపోయింది ఆ ఉత్సాహంలో కాని వెంటనే హెడ్ మాష్టరు ఇలా అన్నాడు

"శాంత ఈనెల స్కూలుజీతం చెల్లించలేదు కాన, ఆమెపేరు స్కూలు రిజష్టరులోనుంచి కొట్టివేయబడింది స్కూలు విద్యార్థులు కానివారు ఈ వార్షికోత్సవ బహుమతుల కర్హులు కారు కావున 'శాంత'కు రావలసిన వెండిపతకము, వ్యాసరచనలోను, వక్తృత్వపోటీలోను రెండవ స్థానంలో వచ్చిన 'శారద'కు బహూకరింపబడుతుంది శారద ముందుకు వచ్చి బహుమతి తీసుకోవచ్చు"

ఈ మాటలు వినగానే శాంతహృదయం ఆగిపోయినట్లయింది ఆమెకళ్లల్లో నీళ్లు గిర్రున తిరిగినయి వళ్లు తూలిపడబోయింది కాని ప్రక్కనే ఉన్న జానకి ఆమెను గట్టిగా పట్టుకొనటంచేత శాంత క్రిందపడలేదు శాంత ఇక అక్కడ ఒక్కక్షణం కూడ కూర్చోలేకపోయింది జానకిసహాయంతో మెల్లగా ఇంటికి చేరుకొన్నది

'తనకు ఎంత అవమానం జరిగింది? తను స్కూలుజీతం కట్టకపోతే తను గెల్చుకొన్న బహుమతికి అర్హత కోల్పోయినట్లేనా? ఈ ప్రపంచములో డబ్బే ప్రధానమా? బీదవాళ్లకు ప్రపంచములో స్థానము లేదా? ఏపని సాధించాలన్నా డబ్బే గీటురాయా? మానవజీవితంలో ఆర్థికమైన ఎత్తు పల్లాలు దేవుడే శాసిస్తున్నాడా? ప్రభుత్వమూ, ప్రజలూ అంటారే? ప్రభుత్వబాధ్యత ఎంతవరకు? అసలు ప్రభుత్వం దేనికి? ప్రజల దగ్గరనుంచి పన్నులు వసూలుచేసి తమ పొట్టలు నింపుకోటానికా? ప్రజలకు తిండీ, గుడ్డా, వుండటానికి యిల్లూ, చదువుకోటానికి ఉచితపాఠశాలలు ఏర్పరచటం ప్రభుత్వ కనీసబాధ్యత కాదా? మాది స్వతంత్రదేశం, మాది స్వతంత్ర రాజ్యం అంటారే? దేనికీ స్వతంత్రము? చదువుకోటానికి అందరికీ సమాన హక్కు లేదా? చదువుకోటానికే సౌకర్యాలు కల్పించలేని ప్రభుత్వం, ప్రభుత్వం అనిపించుకోటానికి తగుతుందా?'

ఆనాడురాత్రి ఎంత బ్రతిమాలినా శాంత భోజనం చేయలేదు ఆమెహృదయంలోని వేదన మనకెలా తెలుస్తుంది? ఆ పరిస్థితుల్లో ఆమె పడే వ్యధని అక్షరాలద్వారా చెప్పటం కష్టసాధ్యం

ఆ మరునాడు రాజారావు తెల్లవారుజామున ఎందుకో లేచాడు ప్రక్కనే ఉన్న శాంతమంచము వేపు చూశాడు మంచం శూన్యంగా ఉంది ప్రక్క తలగడ వేపు అంతా తడిసుద్దయింది రాజారావుకు అనుమానం కలిగి, ఇల్లంతె గాలించాడు కాని శాంత ఎక్కడా కనపడలేదు దొడ్లోకి వెళ్లి చూశాడు

దొడ్లో బావిలో శాంతశవము తేల్తూ ఉండటము రాజారావు కంటపడింది ★

రు 100 బహుమానం

(గవర్నమెంటు రిజష్టర్డు)

తెల్ల వెంట్రుకలను అంత మొందించండి రంగులు వాడకండి మా ఆయుర్వేద సువాసన "సెంట్రల్ మోహిని ఆయిల్" 60 ఏళ్లుదాకా నల్లగా ఉంచును ఇది మీ దృష్టిని వృద్ధిపరచి తల నొప్పిని కుదుర్చుతుంది కొన్ని వెంట్రుకలు తెల్లబడితే రూ 2-8-0తో ఒక సీసా (మూడు ఒకసారి 6-8-0) కొనండి హెచ్చుగ తెల్లబడితే 3-8-0 (మూడు ఒకసారి 9-0-0) తలంతా తెల్లబడితే రు 5 0 0 (మూడు ఒకసారి రు 12) కొనండి ఇది అబద్ధమని ఋజువుచేసిన వారికి రు 100 బహుమానం పూర్ణ విశ్వాసానికి అణాన్నర స్టాంపు పంపి గ్యారంటీ తీసుకొనండి

Bharat Kalyan Aushadhalaya

Post Bag No 6725, Calcutta (A P)